ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 27.02.2027 సమయం 6.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రేపు, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే విజ్ఞాన్ వైభవ్ 2025 ఎగ్జిబిషన్ ను ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

2.భారతదేశం తన వారసత్వ సంపదను చూసి గర్విస్తోందని, కొత్త శక్తితో ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమం ద్వారా ప్రధానమంత్రి దేశ ప్రజలతో తన ఆలోచనలను పంచుకున్నారు.

3. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపు మార్చి 3న చేపడతారు.

4. తెలంగాణాలో ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 వతేదీ నుంచి 25 వ తేదీ వరకు జరుగుతాయి.

**VIGYAN VAIBHAV 2025:**

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రేపు, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే విజ్ఞాన్ వైభవ్ 2025 ఎగ్జిబిషన్ ను ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. DRDO, ఏరో నాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా , డాక్టర్ కలామ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ ఈ మూడు రోజుల ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ డి.ఆర్.డి.ఓ మిస్సైల్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరక్టర్ జనరల్ యు.రాజబాబు, ఈ ఎగ్జిబిషన్ సందర్భంగా డి.ఆర్.డి.ఒ కు చెందిన అన్ని సంస్థలను, ఇతర సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు ఆత్మనిర్భరత సాధిస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి 30 వేల మంది విద్యార్థులు హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. విజ్ఞాన్ వైభవ్ యువతలో రక్షణ సాంకేతికపై మరింత అవగాహన పెంచుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్, రక్షణ సాంకేతికతను ఉపాధి అవకాశంగా మలచుకునేలా యువతను ప్రోత్సహిస్తుందన్నారు.

**(<u>రాజబాబు సౌండ్ బైట్</u>)**

DRDL, RCI,BDL, BEL, HAL, ECIL సంస్థలు, పరిశోధన శాలలైన సిసిఎంబి, అలాగే ఐఐసిటి, ఐటి, ట్రిపుల్ ఐటి వంటి సంస్థలు ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొంటున్నాయి.

మూడు రోజుల పాటు జరిగే ఈ  కార్యక్రమంలో రక్షణ శాఖ కార్యదర్శి , డి.ఆర్.డి.ఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి.కామత్, ఎఇఎస్ ఐ చైర్మన్ సతీష్ రెడ్డి పాల్గొంటారు. డిఆర్ డి ఎల్ డైరక్టర్ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ డిఫెన్స్, ఏరోనాటికల్ టెక్నాలజీ రంగాలలో ఉపాధిని ఎంచుకుని దేశ రక్షణ రంగం ఆత్మనిర్భరత సాధించేలా యువతను ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు.

(బైట్  శ్రీనివాస మూర్తి)

MSL

**PM-MAHAKUMBH**

భారతదేశం తన వారసత్వ సంపదను చూసి గర్విస్తోందని , కొత్త శక్తితో ముందుకు సాగుతోందని  ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు . తన ఆలోచనలను ఈరోజు సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఇది దేశ కొత్త భవిష్యత్తును లిఖించే పరివర్తన యుగానికి నాంది అన్నారు. మహాకుంభ  మేళా లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం ఒక రికార్డు మాత్రమే కాదు, భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని బలంగా  చాటడానికి  పునాది వేశారని అన్నారు . 45 రోజుల  మహాకుంభ మేళా  విజయవంతంగా పూర్తయినందుకు సంతృప్తిని వ్యక్తం చేస్తూ , ప్రజల కృషికి, సంకల్పానికి కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

**MLC POLLING.....**

రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ఈ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఉమ్మడి మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు , మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం , ఉమ్మడి వరంగల్ - ఖమ్మం- నల్లగొండ జిల్లాల టీచర్ నియోజకవర్గాలలో ఓటర్లు తమ ఓటు హక్కును

వినియోగించుకున్నారు. మొత్తం 90 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఓట్ల లెక్కింపు మార్చి 3న చేపడతారు.

**యాడ్ ఎమ్మెల్సీ .......**

వరంగల్, ఖమ్మం,నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 4 గంటల వరకు 93.55 శాతం పోలింగ్ నమోదయ్యింది.

సంగారెడ్డి జిల్లాలో శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి . పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 66.47 శాతం , ఉపాధ్యాయ నియోజక వర్గానికి 85.69 శాతం పోలింగ్ నమోదైంది.

పిటిసి, వరంగల్, సంగారెడ్డి

**తెలంగాణా ఇంటర్ పబ్లిక్ పరీక్షలు.....**

తెలంగాణాలో ఇంటర్మీడియట్ థియరీ పబ్లిక్ పరీక్షలు మార్చి 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఇంటర్మీడియట్ బోర్డు తెలిపింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు. మార్చి 5వ తేదీ నుంచి మొదటి సంవత్సరం ఇంటర్ థియరీ పరీక్షలు ప్రారంభం కానుండగా, 6వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం థియరీ పరీక్షలు ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి తెలిపారు. ఇందుకు సంబంధించి సవివరమైన టైంటేబుల్ ను ఇంటర్ బోర్డు ఇప్పటికే విడుదల చేసింది.

ప్రెస్ నోట్

**SLBC - NAGARKURNOOL**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ ( SLBC) టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతుంది. రెస్క్యూ బృందం జీరో పాయింట్ దగ్గరకు చేరుకుంది. జియాలజీ నిపుణుల సూచనలతో టన్నెల్ డీ వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయడానికి 11 రెస్క్యూ టీమ్‌లు , 57 మంది రెస్క్యూ సభ్యులు నిరంతరం పనిచేస్తున్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికులను 24 గంటల్లో రక్షించాలనే లక్ష్యంతో అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

(PTC)

**హరీష్ రావు విమర్శలు.....**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో 4 ప్రాజెక్టులు కొట్టుకుపోయాయని మాజీ మంత్రి , బీఆర్ఎస్ శాసనసభ్యులు హరీష్ రావు విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద SLBC టన్నెల్ లో ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ నేతలతో కలిసి సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లా డారు. ఇప్పటికైనా వేగంగా జాగ్రత్తగా పనులు పూర్తి చేసి కార్మికులను కాపాడాలని డిమాండ్ చేశారు. అంతకుముందు టన్నెల్ లోపలికి అనుమతించకపోవంతో హరీష్ రావుతో సహా బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. చివరికి పోలీసులు కొందరిని అనుమతించారు. ఈ బృందంలో మాజీ మంత్రులు హరీష్ రావు తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

PTC

**జూపల్లి ప్రెస్ మీట్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మార్చి రెండవ తేదీన వనపర్తి జిల్లా లో పర్యటించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సుమారు 721 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. ఎస్ఎల్బీసీ పై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ ఎస్ పార్టీకి లేదని మంత్రి అన్నారు. ఈరోజు వనపర్తిలో, శాసనసభ్యులు తూడి మెగారెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి లతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

పిటిసి, వనపర్తి

**AMRUTH- B.KGM**

కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ 2.0లో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం డ్రోన్ సర్వేను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఈరోజు ప్రారంభించారు. ఈ డ్రోన్ సర్వేలో సర్వే ఆఫ్ ఇండియా అధికారులు , డీటీసీపీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం కింద రాష్ట్రంలో 50వేల నుంచి లక్ష జనాభా కలిగిన 20 మున్సిపాలిటీలను మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే చేయడం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాల్వంచ మున్సిపాలిటీని ఎంపిక చేసినట్లు తెలిపారు.

పిటిసి, కొత్తగూడెం

**ఉర్దూ న్యూస్ రీడర్...**

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగం తాత్కాలిక ప్రాతిపదికన, నెలకు గరిష్ఠంగా 6 రోజులు పనిచేసేందుకు ఉర్దూ న్యూస్ ఎడిటర్లు , ఉర్దూ న్యూస్ రీడర్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అభ్యర్థులు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలి. ఆసక్తిగల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం WWW.newsonair.gov.in వెబ్ సైట్ లో వేకెన్సీస్ పేజీ చూడగలరు . పూర్తి చేసిన దరఖాస్తుకు స్వీయ ధృవీకరణ సర్టిఫికేట్ కాపీలు , రెండు పాస్ పోర్టు ఫోటోలు జతచేసి హెడ్ ఆఫ్ ఆఫీస్ ఆకాశవాణి, సైఫాబాద్, హైదరాబాద్ - 500 004 చిరునామాకు పంపాలి. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు చేరవలసిన ఆఖరు తేదీ వచ్చే నెల మార్చి 10